క్లుప్తంగా

ఆర్థికసాయం

లింగాపూర్: మండలంలోని మాన్కుపటేల్ గూడ గ్రామానికి చెందిన నిరుపేద రైతు ఆత్రం జంగు గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదం లో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న రేహ మాన్ ఫౌండేషన్ సభ్యులు ఆసుపత్రి ఖర్చుల కోసం రూ. 5000 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జాటోత్ దవీత్ కుమార్, విశ్వకాంత్, సుదర్శన్, బాదిప టేల్, ఈశ్వర్, జంగు పాల్గొన్నారు.

కెరమెరి: పిడుగుపాటుతో ఇటీవల మృతి చెం దిన మండల కేంద్రంలోని బారే కాలనీకి చెం దిన చౌదరి రమేశ్ కుటుంబ సభ్యులకు శుక్ర వారం పూలే సేవా సమితి సభ్యులు ఎస్సై చేతుల మీదుగా రూ. 23,055లను అందజే శారు. మానవతా దృక్పథంతో అందించడం జరిగిందన్నారు. పూలే సేవ సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేజీబీవీలో వైద్యశిబిరం



విద్యార్థినులను పరీక్షిస్తున్న వైద్యులు

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని కేజీబీ వీలో రాష్ట్రీయ బాలల స్వస్తీయ కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే), పెంచికల్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యా ర్థినులకు వైద్యపరీక్షలను చేసి, మందులు పం పిణీ చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీకాంత్, పూర్ణ, సీహెచ్‌వో అనర్తి, ఫార్మసిస్టు సరిత, ఏఎన్‌ఎం లు సువర్ణ, భాగ్యలక్ష్మి, సావిత్రి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

తిర్యాణి: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్ కుర్సెంగ శోభన్ అన్నారు. శుక్రవారం మండ లంలోని చెలిమల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలతో పాటు కస్తూరిబా పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతీ వసతి గృహాల్లో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

వంజీరిలో పర్యటించిన జెడ్పీ సీఈవో



పర్యటిస్తున్న జెడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ

కాగజ్‌నగర్ రూరల్: మండలంలోని వంజీరి గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మీనారాయణ పర్యటించారు. గ్రామంలో పారిశుధ్యం సమీక్షించారు. పరిసర ప్రాం తాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. అనంతరం పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, లేదంటే సిబ్బం దిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్ర మంలో ఎంపీడీవో రమేశ్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన సభ్యులు

దహెగాం: మండల కేంద్రంలోని శివకేశవ ఆల యంలో శుక్రవారం విశ్వహిందూ పరిషత్ మం డల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమిటీ మం డలాధ్యక్షుడిగా రగోత్తంరెడి ప్రధాన కార్యద ర్శి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడిగా చందు, మహిళ ఉపాధ్యక్షులు అనిత, కోశాధికారిగా ప్రశాంత్, సత్సంగ్ ప్రముక్ శంకర్, గోసేవ ప్రముఖ్ నారాయణ, ప్రచరా ప్రముఖ్ పరమే శ్వర్, గోరక్షక్ ప్రముక్ ప్రదీప్, సహాయ ప్రము ఖ్ శ్రీనాథ్, సభ్యులుగా రాజు, మల్లేష్, సుమిత్, శ్రీనివాస్, విజయ్, గుండయ్యను ఏక గ్రీవంగా ఎనుకున్నారు.

గణేశ్ మండపాలకు అనుమతి తీసుకోవాలి

కౌటాల: గణేశ్ మండపాల ఏర్పాటుకు నిర్వా హకులు అనుమతి తీసుకోవాలని కౌటాల సీఐ రమేశ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లా డుతూ.. వినాయక విగ్రహాల ఏర్పాటుకు విద్యుత్ శాఖ అనుమతి, మైక్ పర్మిషన్ కోసం మీసేవలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ నుంచి అనుమతి, మండ పాల వివరాలను పోలీస్‌పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. పూర్తి వివరాలను కౌటాల పోలీస్‌స్టేషన్‌లో సమర్పించాలన్నారు.

ప్రమాదాలకు కేరాఫ్..!

- ప్రమాదకరంగా సిర్పూర్(టి)– మాకిడి అంతర్రాష్ట్ర రహదారి
- రోడ్డుకు అడ్డంగా చెట్ల కొమ్మలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

సిర్పూర్(టి): సిర్పూర్(టి)– మాకిడి అంతర్రాష్ట్ర రహదారి ప్రమాదాలకు కేరాఫ్‌గా మారింది. సిర్పూ ర్(టి) మండల కేంద్రం నుంచి మహారాష్ట్ర పట్టణాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతల మయంతో పాటు రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొద లు ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతు న్నాయి. సిర్పూర్(టి) మండలకేంద్రం మీదుగా వెళ్లే సిర్పూర్(టి)– మాకిడి అంతర్రాష్ట్ర రహదారిలో మండలంలోని నవేగాం, హుడ్కిలి, జక్కాపూర్, మాకిడి గ్రామాల మధ్యలో రోడ్డు కనిపించకుండా ఏపుగా చెట్ల కొమ్మలు పెరిగాయి. దీంతో వాహన దారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

రాత్రి సమయంలో..

సిర్పూర్(టి) నుంచి అంతర్రాష్ట్ర రహదారి గుండా నిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయి. గుంత లరోడ్డుతో రాత్రివేళ వాహనదారులు ప్రమాదాల



రోడ్డుపైకి వచ్చి చెట్లకొమ్మలు

బారిన పడుతున్నారు. రోడ్డుకు దగ్గరగా ఉన్న చెట్లకు ఢీకొని రోడ్డు ప్రమాదాలకు గురవుతు న్నారు. సిర్పూర్(టి) మండలంలోని పలు గ్రా మాల ప్రజలు రాత్రి సమయాల్లో రోడ్డు ప్రమా దాలకు గురవుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగి ప్రమాదకరంగా మారినా.. సంబంధిత శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంతర్రాష్ట్ర రహదారికి ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగిం చాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం



మండలంలోని మాకిడి, హుడ్కిలి, జక్కాపూర్, నవేగాం గ్రామాల నుంచి సిర్పూర్(టి) మండల కేంద్రానికి రావడానికి ప్రతీ రోజు ఇబ్బంది పడుతున్నాం. రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగి ప్రమాదకరంగా మారాయి. అధికారులు స్పందించి చెట్లను తొలగించి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలి.

– కిర్మరె శ్యాంరావ్, హుడ్కిలి, సిర్పూర్(టి)

అధికారుల నిర్లక్ష్యం



మండల కేంద్రం మీదుగా మహారాష్ట్రకు వెళ్లే అంత ర్రాష్ట్ర రహదారి గుండా రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగాయి. సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేయించాలి.

– లక్ష్మణ్. సిర్పూర్(టి)

తెరుచుకోని బడి



పెంచికల్‌పేట్ మండలంలోని నందిగామ గిరిజన ప్రాథమిక పాఠశాల వారం రోజులుగా తెరుచు కోవడం లేదు. పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడు అనిల్ ఇటీవల నిర్వహించిన బదిలీల్లో జైనూర్ మండలానికి వెళ్లడంతో పాఠశాలకు తాళం పడింది. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 13 మంది విద్యార్థులు చదువుకు దూరం అయ్యారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులు నష్టపోకుండా పాఠశాలను తెరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

– పెంచికల్‌పేట్

ఘనంగా శివాలయ వార్షికోత్సవం

కెరమెరి: మండలంలోని గోయగాం గ్రామ సమీపం లోని శివాలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సొనాజి మహరాజ్ ఆధ్వర్యంలో హోమం నిర్వహిం చారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ లక్ష్మణ్, పెద్దలు సకారాం, పాండురంగ్, పోశెట్టి, సొనాజి, తది తరులు పాల్గొన్నారు.



హోమంలో పాల్గొన్న భక్తులు

మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి

కాగజ్‌నగర్ రూరల్: నియోజకవర్గంలోని మారు మూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధు లు తీసుకువస్తానని ఎమ్మెల్యే హరీశ్‌బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని త్రిశూల్‌పహాడ్ సమావేశ మందిరంలో 128 మంది లబ్ధిదారులకు కల్యాణల క్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతిఒక్కరికీ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ అందిస్తు న్నామన్నారు. పార్టీలకతీతంగా అన్నివర్గాలకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సి



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

పల్ చైర్‌పర్సన్ షాహిన్ సుల్తానా, తహసీల్దార్ కిర ణ్, పుష్పలత, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పీఎం జన్‌మన్‌తో సమగ్రాభివృద్ధి

కెరమెరి(ఆసిఫాబాద్): పీఎం జన్‌మన్ పథకంతో ఆదిమ గిరిజనుల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుం దని గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.రమా దేవి అన్నారు. మండల కేంద్రంలోని ఆధార్ కేం ద్రంతోపాటు ఆయుష్మాన్ భారత్, జన్‌ధన్ యోజన కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి జాతీయ మహా అభి యాన్ కింద అనేక సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంద న్నారు. ఆదిమ గిరిజనులకు అందుబాటులో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐటీ డీఏ పీవో పర్యవేక్షణలో పీవీటీజీల జీవన స్థితిగతు లపై సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. కొలాం, తోటి తెగకు చెందిన 149 హ్యాబిటేషన్లను గుర్తిం చామన్నారు. ఆయా ప్రాంతాల్లో విద్య, వైద్య,



మాట్లాడుతున్న డీడీ రమాదేవి

విద్యుత్, గృహవసతి, జనాభా ప్రకారం సమీకృత భవనం నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏటీడీఏ ఖమర్ హుస్సేన్, ఎస్‌ఈఆర్‌పీ చహకటి శ్యాంరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

పెంచికల్‌పేట్: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లూర్, ఎల్కపల్లి గ్రామాల్లో పర్య టించారు. ఉపాధిహామీ పథకంలో ఎల్లూర్‌లో నిర్మించిన ఫిష్‌పాండ్‌ను పరిశీలించారు. అనంతరం పారిశుధ్య పనులు పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే ఎల్లూర్ ఆశ్రమ పాఠ శాల, కేజీబీవీ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఆయన వెంట ఎంపీ



ఎల్లూర్‌లో ఫిష్‌పాండ్‌ను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

డీవో అల్బర్ట్, ఏపీఎం కోనయ్య, పంచాయితీ కార్య దర్శులు, సిబ్బంది ఉన్నారు.

ఐఐటీ విద్యార్థికి ఆర్థికసాయం చేయాలి

ఆసిఫాబాద్‌అర్బన్: వాంకిడి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన దుర్గం అర్జున్ జేఈఈ మెయిన్స్‌లో 1782 ర్యాంక్ సాధించినందున నిరుపేద విద్యార్థికి ఉన్నత చదువు కోసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించాలని డీవైఎఫ్‌ఐ, కేవీపీఎస్ నాయ కులు విద్యార్థి తల్లిదండ్రులు శుక్రవారం జిల్లా కేం ద్రంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారి సజీవన్‌కు విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెనుకబడిన జిల్లాలోని నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి ఐఐటీ ర్యాంకు సాధించడం జిల్లాకు గర్వ కారణమన్నారు. కార్యక్ర మంలో గొడిసెల కార్తీక్, దుర్గం దినకర్, విద్యార్థి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తల్లిదండ్రులు మహేందర్, జ్యోతి, కళాశాల అధ్యా పకులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

కౌటాల: బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధికారి ప్రతినిధి సమీర్ గుప్తా అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని ఆరే సంక్షేమ సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సం స్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చే యాలన్నారు. పార్టీ బలోపేతం కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిం చాలని సూచించారు. బీజేపీతోనే గ్రామీణ ప్రాంతా ల అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయ కులు నారులే వాసుపటేల్, ప్రధాన కార్యదర్శి



మాట్లాడుతున్న నాయకులు

మిథున్, సత్తయ్య, భీంరావు, చందు, బాజీరావు, బండురావు, సునీల్, భూమయ్య పాల్గొన్నారు.

తాగునీటికి తండ్లాట..

- నిరుపయోగంగా చేతిపంపు
- వాటర్ బాటిళ్లు తెచ్చుకుంటున్న విద్యార్థులు



వాటర్ బాటిళ్లు తెచ్చుకున్న విద్యార్థులు

కౌటాల: ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తామని, ప్రైవేటుకు దీటుగా అభివృద్ధి చేస్తు న్నామని ప్రభుత్వం ప్రకటిస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా ఉంది. గిరిజన విద్యా ర్థులు మెరుగైన విద్యతో పాటు సకల సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాలు సూచిస్తున్నా.. పరిస్థితు లు మాత్రం మారడం లేదు. కౌటాల మండలం గురుడుపేట గిరిజన ప్రాథమిక పాఠశాలలో 32 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారి తా గునీటి అవసరాల కోసం పాఠశాల ఎదుట చేతిపం పు ఏర్పాటు చేశారు. కానీ ఇటీవల చేతిపంపు చెడి పోయింది. అలాగే మిషన్ భగీరథ నీరు రావడం లేదు. దీంతో విద్యార్థులకు తాగునీటికి తీవ్ర ఇబ్బం ది పడుతున్నారు. టీచర్ లేక పాఠశాల వారం రోజుల పాటు బంద్ ఉండగా.. ఇటీవల అధికారు లు ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేశారు. పాఠాలు ప్రారంభమైన నీటి కష్టాలు స్వాగతం పలుకుతున్నా



నిరుపయోగంగా చేతిపంపు

యని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాటిళ్ల నీరే దిక్కు..

పాఠశాల ఆవరణంలోని చేతిపంపు చెడిపోయిన అధికారులు మరమ్మతులు చేపట్టకపోవడంతో విద్యార్థులు ఇంటి నుంచి వాటర్ బాటిళ్లను తీసు కొని వస్తున్నారు. మధ్యాహ్న భోజనం అనంతరం ప్లేట్లు కడిగేందుకు నీరు సరిపోవవడం లేదని వాపో తున్నారు. పాఠశాలకు సమీపంలోని విద్యార్థులు నీటి కోసం ఇంటికి వస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చేతిపంపుకు మరమ్మతులు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

తాగునీటికి ఇబ్బంది



పాఠశాలలోని చేతిపంపు చెడిపోయింది. తాగునీటికి ఇబ్బంది పడుతున్నాం. ఇంటి నుంచే వాటర్ బాటి ళ్లల్లో నీటిని తెచ్చుకుంటు న్నాం. మధ్యాహ్నం భోజనం అనంతరం నీళ్లు సరిపోవడం లేదు. అధికారులు స్పందించి చేతిపంపుకు మరమ్మ తులు చేయాలి.

– ఎస్. శ్రీవాణి, విద్యార్థిని, గురుడుపేట

అధికారులు పట్టించుకోవడం లేదు



పాఠశాల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిం చాలన్న నిబంధనలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. పాఠశాల ఆవరణంలోని చేతిపంపు చెడిపోవడంతో మరమ్మతులు చేయాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. మిషన్ భగీరథ నీరు సైతం రావడం లేదు.

– పి. మౌనిక, విద్యార్థిని, గురుడుపేట

నేడు అర్హుల జాబితా విడుదల

ఆసిఫాబాద్‌అర్బన్: జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా జిల్లాలో ఒప్పంద, పొరుగు సేవల కింద పోస్టుల నియామకానికి అర్హులైన అభ్య ర్థుల జాబితాను శనివారం ఉదయం 11 గం టలకు జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు తోపాటు https:// asifabad. telanga na. gov. inలో అందుబాటులో ఉంచుతామని డీఎంహెచ్‌వో తుకారాం భట్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత సాధించిన అభ్యర్థులు సెప్టెం బర్ 2న ధ్రువపత్రాలతో కలెక్టరేట్‌లో నిర్వ హించే కౌన్సెలింగ్‌కు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

అన్నాభావుసాఠేను ఆదర్శంగా తీసుకోవాలి

నార్నూర్: సాహిత్య సామ్రాట్ అన్నాభావు సాఠే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. మండల కేంద్రంలోని అన్నాభావు సాఠే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పి ంచారు. అనంతరం జెండా ఆవిష్కరించారు.

'అధికారులపై చర్యలు తీసుకోవాలి'

నార్నూర్: సమయపాలన పాటిం చని గాదిగూడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి పెందురు సంతోష్ డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 11 నుం చి వచ్చి, మధ్యాహ్నం మూడు గంటలకే ఇంటికి వెళ్తున్నారని ఆరోపించారు. నాయకులు మరప గంగారాం, మెస్రం గోవింద్, కుమ్ర విలాస్, కోరంగ సంబు, మెస్రం సంతోష్, సత్యపాల్, కొడపలింగు, చక్రం నాగరాజు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

నాణ్యమైన విద్యనందించేందుకు చర్యలు

కాగజ్‌నగర్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యనందిం చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జి ల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. శుక్రవా రం పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యా లయాన్ని ఆయన పరిశీలించారు. తరగతి గదులు, వంటశాల, భోజనశాలను పరిశీలించారు. తాగు నీరు, విద్యుత్, మూత్రశాలలతో పాటు మౌలిక వస తులు కల్పించడం జరుగుతుందన్నారు. మెనూ ప్ర కారం భోజనం అందించాలని సూచించారు. విద్యా ర్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవే క్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

జాబ్‌మేళాకు స్పందన

కాగజ్‌నగర్‌రూరల్: జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వ ర్యంలో శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాకు స్పందన ల భించింది. కళాశాలలోని ప్లేస్‌మెంట్ విభాగం సహ కారంతో నిర్వహించిన ఈ జాబ్‌మేళాలో ఐసీఐసీఐ బ్యాంకు ప్రతినిధులు, అపోలో మెడికల్ కంపెనీ ప్రతినిధులు వివిధ ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేశారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి రవి కృష్ణ మాట్లాడుతూ యువత అవకాశాలను సద్వి నియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ కళా శాలలో చదువుతున్న విద్యార్థులే కాకుండా ఇతర విద్యార్థులు సైతం జాబ్‌మేళాకు హాజరు కావాల



ఎంపిక పత్రం అందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీదేవి

న్నారు. ప్రతిభ ద్వారా ఉద్యోగాలను సంపాదించా లన్నారు. ఐసీఐసీఐ బ్యాంకు ప్ర తినిధి మహేదర్, అపోలో మెడికల్ కంపెనీ ప్రతి నిధి రఘుపతి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనరసింహం, ప్లేస్‌మెంట్ విభాగం ఇన్‌చార్జి శారద పాల్గొన్నారు.